# బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి..


అన్సాన్‌పల్లిలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, చిత్రంలో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్

- **అన్సాన్‌పల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటా..**
- **పలు గ్రామాల్లో బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి ప్రచారం**

ఇందల్వాయి, నవంబర్ 13 : అన్నివర్గాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని ఆ పార్టీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని మల్లాపూర్, లోలం, ఎల్లారెడ్డిపల్లి, అన్సాన్‌పల్లి, జీకే తండా, దొన్కల్, వెంగళ్‌పాడ్, గంగారాం తండా, తిర్మన్‌పల్లి, గౌరారం, లింగాపూర్, కేకే తండా గ్రామాల్లో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌తో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు 40 ఏండ్లు పాలించి తెలంగాణ ప్రజలను మోసం చేశాయని, స్వరాష్ట్రంలో కేసీఆర్ తొమ్మిదేండ్లలోనే తెలంగాణను ప్రపంచం గుర్తించేస్థాయికి తీసుకెళ్లారని అన్నారు. గతంలో తండాలను పట్టించుకునే నాథుడే లేకపోయేవారని, తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి వాటి అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ రూ. 20 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. అన్సాన్‌పల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని, అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు.

మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతామని అన్నారు. ఆయా గ్రామాల్లో బాజిరెడ్డికి మహిళలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఒలింపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్, డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ రమేశ్‌నాయక్, జడ్పీటీసీ గడ్డం సుమనారవిరెడ్డి, వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ మోహన్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, ఎస్సీసెల్ కన్వీనర్ పాశంకుమార్, చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పులి వసంత, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాటల సీడీ ఆవిష్కరణ


పాటల సీడీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి, నవంబర్ 13 : నిజామాబాద్ రూరల్ ఎస్సీ సెల్ కన్వీనర్ పాశం కుమార్ బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌పై పాటలను రూపొందించారు. ఇందుకు సంబంధించిన సీడీని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సోమవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు పాటల సీడీని పంపనున్నట్లు పాశం కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఇందల్వాయి ఎంపీపీ రమేశ్‌నాయక్, ఇందల్వాయి, డిచ్‌పల్లి బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు చిలువేరి గంగదాస్, చింత శ్రీనివాస్ రెడ్డి ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, ఉపసర్పంచ్ రాజేందర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు శెట్టి బీరీశ్, నాయకులు రఘు, శ్రీనివాస్, ముత్తెన్న, శక్కరికొండ కృష్ణ, రామరాజు, కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డిని కలిసిన శాలివాహన సంఘ సభ్యులు

ఇందల్వాయి, నవంబర్ 13 : మండలంలోని శాలివాహన సంఘ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఆదివారం ఆయన నివాసంలో కలిశారు. దీపావళి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఎన్నికల్లో బాజిరెడ్డికి మద్దతు తెలుపుతున్నట్లు అన్నారం శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల శాలివాహన సభ్యులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని బాజిరెడ్డి గోవర్ధన్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చింతల దాసు, శాలివాహన సంఘం మండల ప్రధానకార్యదర్శి పోశెట్టి, సభ్యులు మోహన్, అరుణ్, గంగాధర్, శేఖర్, సాయిలు, మోహన్‌తోపాటు అన్ని గ్రామాల శాలివాహన సంఘం అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

ఇందల్వాయి, నవంబర్ 13 : ఇందల్వాయి తహసీల్ కార్యాలయం పక్కన వేపచెట్టు కింద భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగించే బాన్సువాడ పట్టణం రాజారాం దుబ్బ కాలనీకి చెందిన కడమంచి లక్ష్మయ్య (45) అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఎస్సై మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. వారం క్రితం ఇద్దరు పిల్లలతో కలిసి లక్ష్మయ్య అతడి భార్య కాశవ్వ భిక్షాటన చేసుకోవడానికి మండల కేంద్రానికి వచ్చి తహసీల్ కార్యాలయం పక్కన వేపచెట్టు కింద తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఆదివారం ఉదయం గుర్తుతెలియని ముగ్గురు మహిళలు, ఒక మగ వ్యక్తి వారి వద్దకు వెళ్లి.. ఈ స్థలం తమదని వెంటనే ఖాళీ చేయాలని బెదిరించారు. వారు అక్కడినుంచి వెళ్లకపోయేసరికి, వారి డబ్బులు దొంగిలించారని నింద మోపుతూ సాయంత్రం మళ్లీ వెళ్లి కర్రలు, ఇనుప పైపులతో వారిని తీవ్రంగా గాయపర్చారు. వారు గాయాలతో అక్కడే నిద్రించగా ఉదయం లేచి చూసేసరికి లక్ష్మయ్య మృతి చెందాడు. సదరు వ్యక్తులు కొట్టిన దెబ్బలకే తన భర్త మృతిచెందినట్లు లక్ష్మయ్య భార్య కాశవ్వ ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి చేరికలు


ఇందల్వాయిలో పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

**రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్**

నిజామాబాద్ రూరల్/ ఇందల్వాయి, నవంబర్ 13 : రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో రూరల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. నగర శివారులోని ఖానాపూర్ గ్రామానికి చెందిన 32 మంది బీజేపీ, కాంగ్రెస్ యూత్ విభాగం కార్యకర్తలు స్థానిక కార్పొరేటర్ కోర్వ లలితా గంగాధర్, బీఆర్ఎస్ నాయకుడు సాలుగారి మోహన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. మాధవ్‌నగర్, కెనాల్‌కట్ట ప్రాంతాలకు చెందిన 50 మంది బీజేపీ, కాంగ్రెస్ యువకులతోపాటు వివిధ కులాలకు చెందిన 250 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సొసైటీ చైర్మన్ నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు మండవ రామకృష్ణ, రవీంద్రనాథ్ ఠాగూర్, రాము, రంగారావు, గొడుగు మల్లేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. బాజిరెడ్డి గోవర్ధన్ వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్, బీఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, కేసీఆర్ సేవాదళ్ రూరల్ సెగ్మెంట్ కన్వీనర్ కోర్వ దేవేందర్, 4వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌చారి, నాయకుడు నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండల కేంద్రానికి చెందిన సుమారు 50 మంది యువకులు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, విండో చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ ముత్తెన్న, మైనార్టీ నాయకులు ఖుర్షీద్ పాషా, మాజీ సర్పంచ్ పాశంకుమార్, మొచ్చ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డిని మళ్లీ ఆశీర్వదించండి

- **ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్**


శాంతినగర్‌లో జగన్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 13 : 40 ఏండ్ల పాటు తన సుదీర్ఘ రాజకీయంలో ప్రజా సేవకే అంకితమై, రూరల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను మరోసారి ఆశీర్వదించాలని ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ విజ్ఞప్తి చేశారు. రూరల్ మండలంలోని శాంతినగర్, కాలూర్‌లో గ్రామస్తులతో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కేవలం ఎన్నికల సమయంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి చెప్పే మోసపూరిత హామీలు నమ్మొద్దని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజలు జగన్‌ను సన్మానించి, బాజిరెడ్డికి మద్దతు తెలుపుతామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లెంక సుమలతా గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షుడు మధుకర్‌రావు, సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ సుధీర్, సొసైటీ చైర్మన్ జితేందర్, కేసీఆర్ సేవాదళ్ రూరల్ సెగ్మెంట్ కన్వీనర్ కోర్వ దేవేందర్, నుడా డైరెక్టర్ ముస్కె సంతోష్, కాలూర్ మాజీ ఎంపీటీసీ నారాయణ, బీఆర్ఎస్ నాయకులు కోర్వ శ్రీనివాస్, మాదస్తు ప్రవీణ్ పాల్గొన్నారు.

## బాజిరెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం


చిన్నవాల్గోట్‌లో బాజిరెడ్డికి మద్దతు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు

సిరికొండ/ డిచ్‌పల్లి, నవంబర్ 13 : బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా సిరికొండ మండలంలోని చిన్నవాల్గోట్ బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల సన్నాహక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఎంపీపీ సంగీతా రాజేందర్, వైస్ ఎంపీపీ తోట రాజన్న, సొసైటీ చైర్మన్ మైలారం గంగారెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చిన్నవాల్గోట్ గ్రామం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు భారీ మెజార్టీ వచ్చేలా ప్రతిఒక్కరూ కృషిచేయాలని తీర్మానించారు. సమావేశంలో బొబ్బిలి రాజు, వార్డు, వీడీసీ, కులసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని సోమవారం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బాజిరెడ్డిని కలిసి ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, విండో చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ ముత్తెన్న, మైనార్టీ నాయకులు ఖుర్షీద్ పాషా, మాజీ సర్పంచ్ పాశంకుమార్, గౌడ సంఘం నాయకులు గంగాధర్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, నారాగౌడ్, పవన్‌గౌడ్, మోహన్‌గౌడ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి చేరికలు

ఇందల్వాయి, నవంబర్ 13 : మండలకేంద్రానికి చెందిన పలు యువజన సంఘాల సభ్యులు, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ కన్వీనర్ పాశం కుమార్, మాజీ వైస్ ఎంపీపీ చిన్నముత్తెన్న, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.